అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 03 డిసెంబర్ 2025 పేజీలు : 04

# ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్
- ఉరవకొండలో 2వ రోజు నిర్వహించిన ప్రజా దర్బార్‌కు విశేష స్పందన
- జిల్లా నలుమూలల నుండి వచ్చి మంత్రికు అర్జీలు సమర్పించిన ప్రజలు




సమస్యలను అర్జీల రూపంలో మంత్రి పయ్యావుల కేశవ్‌కు అందిస్తున్న ప్రజలు దృశ్యాలు

**ఉరవకొండ, డిసెంబరు 2 ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఉరవకొండ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం 2వ రోజు ఆయన ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించగా విశేష స్పందన కనిపించింది. ఒక్క ఉరవకొండ నియోజకవర్గం నుండే కాకుండా జిల్లా నలుమూలల నుండి ప్రజలు ప్రజాదర్బార్‌లో పాల్గొని మంత్రికు సమస్యలను వివరించి వాటి పరిష్కారానికి అర్జీలను సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించడం జరుగుతోందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందన్నారు. కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు లాంటివన్నారు. ఉరవకొండ నియోజకవర్గం అభివృద్ధికి తాను మోదటి కూలీగానే పని చేస్తానని మంత్రి పయ్యావుల కేశవ్ పునరుద్ఘాటించారు. ప్రజల సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించడం జరిగిందని ఎలాంటి ఆలస్యం లేకుండా వాటికి తగిన పరిష్కారం చూపేందుకు అవసరమైన చర్యలు తీసుంటామని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిల్వకేంద్రంలోని పేలుడు పదార్థాల చోరీ..!

- చోరీకి గురైన రూ. 4.15 లక్షల పవర్‌జెల్, డిటోనేటర్స్,డీకార్డ్‌లు
- దుర్వినియోగమవుతాయేమోనని పోలీసు వర్గాల ఆందోళన



భాండాగారం (మ్యాగజైన్)లో జరిగిన చోరీ

**తాడిపత్రి, డిసెంబరు2, ప్రభాతవార్త**

పెద్దవడుగూరు మండలం కోనాపురం రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నం. 81లో కార్తికేయ ఎంటర్ ప్రైజెస్ పేరుతో ఏర్పాటు చేసిన పేలుడు పదార్థాల భాండాగారం (మ్యాగజైన్)లో అపాయకరమైన పేలుడు పదార్థాలు మంగళవారం చోరీకి గురయ్యాయి. ఈ మ్యాగజైన్‌లో సోమవారం రాత్రి వరకు పేలుడు పదార్థాలు సక్రమంగానే ఉన్నాయని,మంగళవారం ఉదయం మేకల కాపరులు మ్యాగజైన్‌కు పెద్ద బొక్కసం పడి ఉండటం చూసి సంబంధీకులకు సమాచారం అందించినట్లు తెలుస్తోంది. మంగళవారం ఉదయం 11 గంటలకు కార్తికేయ ఎంటర్ ప్రైజెస్ మేనేజర్ శ్యామ్ కిరణ్ వచ్చి మ్యాగజైన్‌ను పరిశీలించి పోలీసులకు సమాచారమిచ్చాడు. దీంతో ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి, సీఐ రామసుబ్బయ్యలు తమ సిబ్బందితో వచ్చి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. డాగ్‌స్క్వాడ్, క్లూస్‌టీమ్ వచ్చి పరిసరాలను పరిశీలించి ఆధారాల కోసం ప్రయత్నించారు. ఈ చోరీలో 15,290 ఆర్డినరీ డిటోనేటర్స్‌ను, 2,500 కిలోల పవర్‌జెల్‌ను, 4,500 మీటర్ల డీకార్డ్‌ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించినట్లు, వీటి విలువ సుమారు రూ.4.19 లక్షలు ఉంటుందని మేనేజర్ ఇచ్చిన సమాచారంలో తెలిపాడు. ఇక్కడ కాపలాదారుడు రాత్రి విధులకు రాకపోవడం, ఎక్కడా సీసీ కెమెరాల ఏర్పాటు లేకపోవడం, కనీసం కరెంటు కూడా లేకపోవడంతో ఎలాంటి ఆధారాల లభ్యతకు అవకాశం లేకుండా పోయింది. ఇంత ప్రమాదకరమైన పేలుడు పదార్థాలు దుర్వినియోగమైతే ఎలాంటి పరిస్థితిని ఎదుర్కోవాల్సి వస్తుందోనని పోలీసు వర్గాలు ఆందోళన చెందుతున్నట్లు సమాచారం.



ఖాలీగా దర్శనమిస్తున్న పేలుడు సామగ్రి పెట్టెలు

***పని మానేసిన వాడి పైనే గురి..!***

గతంలో ఇదే మ్యాగజైన్లో పనిచేసిన వాడే ఈ చోరీకి పాల్పడినట్లు పోలీసులు ఎట్టకేలకు గుర్తించారు. చోరీ జరిగిందని తెలిసిన 12 గంటల లోనే దొంగను పట్టుకుని పోలీసులు పెద్ద ఉత్కంఠతకు తెరదించారు. ఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ఆధ్వర్యంలో పెద్ద వడుగూరు, యాడికి సిఐలు రామసుబ్బయ్య,శ్రీ నివాసులు తమ చాక చక్యాన్ని ప్రదర్శించి ఈ చోరీకి పాల్పడినట్లు గుర్తించిన నిందితుడిని మంగళవారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు. విచారణ అనంతరం చందనకు చెందిన రవి అనే వ్యక్తి ఇంటిలో మొత్తం పేలుడు పదార్థాలను గుర్తించి పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. ఈ రవి అనే వ్యక్తి గతంలో ఇదే మ్యాగజైన్ లో పనిచేస్తూ మానేశాడని, సరుకు వచ్చిన విషయం తెలుసుకొని మరి కొందరితో కలిసి ఈ చోరీకి పాల్పడినట్లు తెలుస్తోంది. పూర్తిగా విచారిణించిన అనంతరం పూర్తి విషయాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

# గుడిపల్లి రిజర్వాయర్‌తో ఎవరికీ నష్టం రానివ్వం

- ప్రజలతో చర్చించాకే గుడిపల్లి రిజర్వాయర్ పై తుది నిర్ణయం - రూ.4.50 కోట్లతో సోమందేపల్లిలో అభివృద్ధి పనులు
- చంద్రబాబు వల్లే రాయలసీమకు తాగు, సాగు నీరు లభ్యం - అభివృద్ధి పనులపై చర్చకు రెడీ - రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖమంత్రి సవిత



భూమి పూజ నిర్వహిస్తున్న మంత్రి సవిత



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సవిత

**సోమందేపల్లి డిసెంబర్ 2 ప్రభాతవార్త**

మండలంలోని గుడిపల్లి రిజర్వాయర్ నిర్మాణం ఎవరికీ నష్టం రానివ్వబోమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత , జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. గుడిపల్లి రిజర్వాయర్ నిర్మాణంపై ప్రజలతో చర్చించిన తరవాతే ముందుకెళతామన్నారు. త్వరలో పెనుకొండకు మరిన్ని పరిశ్రమలు రాబోతున్నాయని వెల్లడించారు. నియోజక వర్గంలో మండలాల వారీగా జరుగుతున్న అభివృద్ధిపై చర్చకు సిద్ధమని మంత్రి సవిత సవాల్ విసిరారు. మండలంలోని గుడిపల్లి గ్రామం నుంచి తుంగోడు వరకూ చేపట్టిన రూ.2.80 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణానికి మంత్రి మంగళవారం భూమి పూజ చేశారు, ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ, సోమందేపల్లి మండలంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.4.50 కోట్లతో సీసీ రోడ్లు, కాలువలు, 40 గోకులం షెడ్లు నిర్మించామన్నారు. జేజేఎం పథకం ద్వారా మండలంలో తాగునీటి కల్పనకు రూ.3.33 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. సోమందేపల్లిలో రెండుసార్లు హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ గండిపడితే యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేశామన్నారు. సోమందేపల్లిలో రూ.50 లక్షలు వెచ్చించి నూతన ఆసుపత్రి భవనాలను వినియోగంలోకి తీసుకొచ్చామన్నారు. నాగినాయని చెరువు గ్రామంలో ఎస్టీ హాస్టల్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. సోమందేపల్లిలో కాపు, బీసీ భవనాల నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయించామని, ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు సైతం ప్రభుత్వానికి పంపామని వెల్లడించారు. డీఆర్డీయేవెలుగు ద్వారా 26,852 మంది మహిళలకు రూ.242 కోట్లకు పైగా అందజేశామన్నారు. మండలంలో 80 నేతన్నలకు 90 శాతం సబ్సిడీతో రూ.29 లక్షల విలువ చేసే మగ్గం పనిముట్లు అందజేశామన్నారు. 164 మంది చేనేతలతో స్మాల్ క్లస్టర్ ఏర్పాటు చేసి, రూ.కోటీ 16 లక్షలు అందజేశామన్నారు. ఇవేకాకుండా, మరెన్నో అభివృద్ధి పనులు చేపట్టామని మంత్రి సవిత తెలిపారు.మండలాల వారీగా అభివృద్ధికి చర్చకు రెడీకూటమి ప్రభుత్వం ఏర్పడిన 18 నెలలో పెనుకొండ నియోజక వర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. అన్ని డిపార్టుమెంట్లలోనూ అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. మండలాల వారీగా చేపట్టిన అభివృద్ధి పనులపై చర్చకు సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. అర్హులైన పేదలందరికీ రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. త్వరలో ఇళ్లు, నూతన పెన్షన్లు, రేషన్ కార్డులు అందజేయనున్నామన్నారు. తమది మంచి ప్రభుత్వమని, చెప్పని హామీలను సైతం అమలు చేస్తున్న కూటమి సర్కార్ కు ప్రజల మద్దతు ఎంతో అవసరమని అన్నారు. సోమందేపల్లి మండలంలో 201419 మధ్య ఎనిమిది రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తరవాత వచ్చిన జగన్ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఆ రోడ్ల నిర్మాణాలు ఎక్కడవక్కడ నిలిచిపోయావన్నారు. కూటమి ప్రభుత్వం రాకతో ఆ రోడ్ల నిర్మాణాలకు కదలికి వచ్చిందని, వచ్చే మార్చి నాటికి పూర్తి చేస్తామని మంత్రి సవిత తెలిపారు. గుడిపల్లి వాసులకు ఇబ్బందులు రానివ్వంగుడిపల్లి రిజర్వాయర్ తో ఎటువంటి ఇబ్బందులూ రానీయ్యబోమని మంత్రి సవిత స్పష్టం చేశారు. హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ, అధికారులతో కలిసి గుడిపల్లి రిజర్వాయర్ నిర్మాణంపై చర్చిస్తామన్నారు. గుడిపల్లి వాసులతో చర్చించిన తరవాతే రిజర్వాయర్ నిర్మాణంపై తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. సీఎస్ఆర్ ఫండ్ల కింద గుడిపల్లి పంచాయతీలో రూ.35 లక్షలు వెచ్చించి పలు అభివృద్ధి పనులు చేపట్టిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు అపర భగీరథుడని, ఆయన వల్లే రాయలసీమలో తాగు, సాగు నీరందుతోందని మంత్రి సవిత తెలిపారు. గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణం వల్ల మడకశిర, హిందూపురానికి తాగు, సాగునీరందుతోందని వెల్లడించారు. రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధిని సీఎం చంద్రబాబు పరుగులు పెట్టిస్తున్నారన్నారు. త్వరలో మరిన్ని పరిశ్రమలు పెనుకొండకు రానున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో గుడిపల్లి వాసులు పాల్గొన్నారు.

# ప్రతి రైతుకు ఖచ్చితమైన భూమి రికార్డులు: కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్

**బుక్కపట్నం, డిసెంబరు 2 , ప్రభాతవార్త**

రీ సర్వే ద్వారా ప్రతి రైతుకు పారదర్శకంగా ఖచ్చితమైన భూమి రికార్డులు అందజేయడం జరుగుతుందని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని పాముదుర్తి గ్రామంలో కొనసాగుతున్న రీసర్వే పనులను మంగళవారం శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ప్రత్యక్షంగా సందర్శించి సమీక్షించారు. గ్రామంలో జరుగుతున్న సర్వే ప్రక్రియ, రైతుల స్పందన, అధికారుల సమన్వయం తదితర అంశాలను ఆయన సమగ్రంగా పరిశీలించారు. కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ, రీ సర్వే నోటీసులు సక్రమంగా అందుతున్నాయా నోటీసుల్లో పేర్కొన్న తేదీ, సమయానికి ఫీల్డ్ సర్వే జరుగుతున్నదా? సర్వే సమయంలో భూయజమానులు హాజరై సహకరిస్తున్నారా? అనే విషయాలను వివరంగా తెలుసుకున్నారు. అధికారులు, సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామంలో భూమి ఉన్నా, బయట ప్రాంతాల్లో నివసించే భూయజమానులకు కూడా రీసర్వే సమాచారం నేరుగా చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్థానిక రెవెన్యూ, సర్వే సిబ్బందికి ఆదేశించారు. గ్రామ రైతులు కూడా తమ పరిచయ భూయజమానులకు ముందుగానే సమాచారం ఇవ్వాలని సూచించారు. కలెక్టర్ స్వయంగా డిజిటల్ రోవర్ ద్వారా జియో కో ఆర్డినేట్ల గుర్తింపు, భూసరిహద్దుల ఫీల్డ్ వెరిఫికేషన్ వంటి కీలక దశలను తనిఖీ చేశారు. భూమి రికార్డుల్లో ఏదైనా వ్యత్యాసం కనిపించినా, రైతుల నుంచి అభ్యంతరాలు వచ్చినా వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రతి రైతుకూ ప్రత్యేక ల్యాండ్ పార్సల్ మ్యాప్ (ఎల్ పి ఎం) రూపొందించాలనీ, చిన్న సమస్యలు ఉన్నా రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి పరిష్కరించాలన్నారు. జాయింట్ ఎల్పీలను తయారు చేయకూడదనీ, సర్వే సిబ్బంది ఏ తప్పు లేకుండా శ్రద్ధగా, ఖచ్చితత్వంతో పనిచేయాలని సూచించారు. రీసర్వే పూర్తయ్యాక గ్రామంలోని అన్ని భూముల రికార్డులు మరింత ఖచ్చితంగా, స్పష్టంగా, ఆధునిక సాంకేతికతతో తయారవుతాయన్నారు. దీంతో భవిష్యత్‌లో భూ వివాదాలు గణనీయంగా తగ్గి, రైతులకు ఖచ్చితమైన మ్యాపులు రికార్డులు అందించడం ప్రభుత్వం ప్రధాన లక్ష్యం అని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సువర్ణ, తాసిల్దార్ నరసింహులు, ఎంపీడీవో శ్రీనివాసులు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



రీ సర్వే పనులపై అధికారులకు సూచనలిస్తున్న జిల్లా కలెక్టర్

# మెగా పేరెంట్స్-టీచర్స్ సమావేశంకు తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరు కావాలి

**శ్రీసత్యసాయి జిల్లా, డిసెంబరు 2,ప్రభాతవార్త ప్రతినిధి:**

శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా డిసెంబర్ 5న నిర్వహించనున్న మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ విజయవంతం కావడానికి అన్ని పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల అభ్యాస పురోగతి, హాజరు, ప్రవర్తన, హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డుల వివరాలను తల్లిదండ్రులకు సమగ్రంగా తెలియజేయడం, అలాగే పాఠశాలాభివృద్ధిలో సమాజ పాత్రను మరింత బలోపేతం చేయడం ముఖ్య లక్ష్యమన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, కేజీబీవిలు, ఏపిఎంఎస్, ఏపీఆర్ఇఐఎస్ పాఠశాలల్లో ఈ సమావేశం నిర్వహించబడుతుందన్నారు. ప్రతి పాఠశాలకు హెడ్‌మాస్టర్ ప్రధాన బాధ్యత వహిస్తారని, మండల స్థాయిలో ఎంఈఓలు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు పర్యవేక్షణ చేయాలని సూచించారు.తల్లిదండ్రులకు ఆహ్వాన పత్రాలు పంపిణీ చేయడం, పాఠశాలల్లో శానిటేషన్, తాగునీరు, సీటింగ్, మైక్ సిస్టమ్, అలంకరణలు, రిసెప్షన్ కౌంటర్లు వంటి ఏర్పాట్లు తప్పనిసరిగా చేపట్టాలన్నారు. విద్యార్థుల అభ్యాస కార్యకలాపాలు చదవడం, వ్రాయడం, అర్థం చేసుకోవడం, సంఖ్యలు, లెక్కల ప్రాథమిక నైపుణ్య (ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసి) కార్యక్రమాలు, లైబ్రరీ, సైన్స్, స్పోర్ట్స్ కిట్‌ల ప్రదర్శనలు కూడా తల్లిదండ్రులకు చూపాలని సూచించారు.ప్రతి తరగతి ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో ప్రత్యక్షంగా మాట్లాడి విద్యార్థుల పురోగతిని వివరించడంతో పాటు, ఇంటి అభ్యాసానికి తల్లిదండ్రుల సహకారం ఎంత అవసరమో వివరించాలని కలెక్టర్ ఆదేశించారు.సమాజ భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఎస్ఎంసి సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులను పాఠశాల స్థాయిలో మాత్రమే ఆహ్వానించాలని, వాట్సాప్ గ్రూపులు, గ్రామ ప్రకటనలు, విద్యార్థుల ద్వారా సమాచారాన్ని పంపించడం ద్వారా ఎక్కువ మంది తల్లిదండ్రుల హాజరును నిర్ధారించాలన్నారు.జిల్లాలో విద్యా ప్రమాణాలను పెంచడం, విద్యార్థుల అభ్యాసాన్ని బలోపేతం చేయడం, తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంచడం దిశగా ఈ కార్యక్రమం ఎంతో ప్రయోజనం చేకూర్చుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.



జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

# విమానాలు నడిపే స్థాయికి వెళ్తున్నాం.. ఇంకా మోసపోతామా..?

- స్వయం సహాయక సంఘాల సభ్యులతో ఎమ్మెల్యే పరిటాల సునీత
- రాప్తాడులో మన డబ్బులుమన లెక్కలు కార్యక్రమం 636 సంఘాలలోని 3820 మందికి రూ.32.48కోట్ల రుణాలు అందజేత
- మహిళలే కుటుంబాలకు ఆధారంగా మారారు.. ఇంట్లో భర్తల సహకారం కచ్చితంగా ఉండాలన్న సునీత




మాట్లాడుతున్న ఎంఎల్ఏ పరిటాల సునీత

**రాప్తాడు, డిశంబర్ 2 ప్రభాతవార్త**

ఆటోల దగ్గర నుంచి విమానాలు నడిపే వరకు మహిళలు ధైర్యంగా ముందుకు అడుగులు వేస్తున్నారని ఇలాంటి సమయంలో మనం మోసపోకూడదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో డిఆర్డిఏ ఆధ్వర్యంలో మన డబ్బులు మన లెక్కలు సమావేశాన్ని నిర్వహించారు. అలాగే స్వయం సహాయక సంఘాలకు వివిధ పథకాల కింద వచ్చిన రుణాలకు సంబంధించి మెగా చెక్కును అందజేశారు. రాప్తాడు మండల వ్యాప్తంగా ఉన్న స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, డీఆర్డీఏ అధికారులు, టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం ర్యాలీగా వెళ్లి జండర్ రిసోర్స్ సెంటర్ ని ప్రారంభించారు. మండలంలో ఉన్న 639 సంఘాలకు గాను 3858 సభ్యులకు 32కోట్ల 47లక్షల 50వేల రూపాయలకు సంబంధించిన చెక్కులను అందజేశారు. మన డబ్బులు మన లెక్కలు కార్యక్రమంలో భాగంగా జెండర్ కౌన్సిలింగ్ సెంటర్, మైక్రో ఎంటర్ప్రెనూర్ డెవలప్మెంట్, ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ క్లస్టర్ వంటి అంశాలపై అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఇంతమంది మహిళలు ఇలా బయటకు వచ్చి ఇంత పెద్ద కార్యక్రమంలో పాల్గొంటున్నారంటే దానికి మొదట బీజం వేసింది ఆనాడు ఎన్టీఆర్, ఆ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రమేనన్నారు. ఒకప్పుడు మహిళా సంఘాలను చూసి చాలామంది నవ్వుకున్నారని... ఎగతాళి కూడా చేశారన్నారు. కానీ ఈరోజు వారే కుటుంబానికి ప్రధాన ఆధారంగా మారుతున్నారన్నారు. ఇంటి పట్టాల దగ్గర నుంచి ప్రభుత్వం నుంచి ఏ లబ్ధి జరిగినా... అది మహిళల పేరు మీదనే ఉంటుందన్నారు. దీనికి ప్రధానమైన కారణం ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు మొదటి రోజుతో పోల్చుకుంటే ఈరోజు వరకు ఎంతో ప్రగతి సాధించారన్నారు. అయితే వారికి ఇంత పరిజ్ఞానం ఉన్నా... చాలామంది ఇంకా మోసపోతూనే ఉన్నారన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు వచ్చిన రుణాలను క్రమం తప్పకుండా చెల్లిస్తుంటే కొందరు తమ స్వార్థానికి వాడుకుని మోసం చేస్తున్నారన్నారు. చెన్నేకొత్తపల్లి మండలంలో 36 లక్షలు, ఆకుతోటపల్లిలో 32 లక్షల రూపాయలు బ్యాంకులకు చెల్లించకుండా మోసం చేశారన్నారు. వీటిపై కేసులు పెట్టి విచారణ చేస్తే పురుగుల మందు తాగి చస్తామంటూ బెదిరిస్తు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలను మోసం చేసేవారు ఎవరు బాగుపడరని ఎమ్మెల్యే సునీత ఘాటు వ్యాఖ్యలు చేశా రు. ఇలాంటి వాటికి చెక్ పెట్టాలన్న ఉద్దేశంతోనే మన డబ్బులు మన లెక్కలు కార్యక్ర మాన్ని తీసుకొచ్చారన్నారు. ఈ యాప్ ద్వారా ఎవరు మోసపోకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసు కున్నార న్నారు. దీనిపై స్వయం సహా యక సంఘాలు అవగాహన కలిగి ఉం డాలని సూచించారు. సభ్యులు ఎవరు మోసపోకుండా చూడాల్సిన బాధ్యత యానిమేటర్లు, గ్రూపు లీడర్ల మీద ఉందన్నా రు. ప్రస్తుతం బ్యాంకులు అంది స్తున్న రుణాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకో వాలన్నారు. క్రమం తప్పకుండా తీసుకున్న రుణాలు చెల్లించాలని సూచిం చారు. ఒకప్పు డు వేల ల్లో తీసుకునే రుణాలు ఇప్పుడు కోట్ల రూపాయలకు చేరాయని... ఈ ఘనత మీకు మాత్రమే దక్కుతుందన్నారు. ఇంట్లో కుటుంబ సభ్యుల సహకా రం లేకుండా మనం ఏది సాధించలేమన్నారు. మహిళలు మహారా ణులు కావచ్చు కానీ.. భర్తల సహకారం కచ్చితంగా ఉండా లన్నారు. వారి సహ కారం ఉంటేనే మనం ఏ రంగంలో అయినా ముందుకు వెళ్తామని ఎమ్మెల్యే సునీత అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం ఇప్పటికే మహిళల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటివి మహిళల కోసమే తీసుకొచ్చిందని ఎమ్మెల్యే సునీత గుర్తు చేశారు. మీకు జరుగుతున్న జరుగు తున్న మంచిని 10 మందికి చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమం అనం తరం రాప్తా డులో నూతనంగా నిర్మిస్తున్న అన్న క్యాంటీన్ ను ఎమ్మెల్యే సునీ త పరిశీ లించారు. పనులు జరుగుతున్న తీరుని అక్కడున్న కాంట్రాక్టర్లను అడిగి తెలు సుకున్నారు. దాదాపుగా క్యాంటీన్ నిర్మాణం పూర్తయిందని ఇక ప్రారంభో త్సవం త్వరలో ఉంటుందని ఈ సందర్భంగా ఆమె వెల్లడించారు..

# కూటమి ప్రభుత్వంలో అన్నదాత కష్టాలు వర్ణణాతీతం

- చంద్రబాబు మీ పాలనలో రైతులు కాదు దళారులు మీసం మెలేస్తున్నారు
- మాపై విమర్శలు కాదు ధైర్యముంటే రైతుల వద్దకు వెళ్దాం రండి వైసీపీ : జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం సిటీ డిసెంబర్ 2 ప్రభాతవార్త**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో అన్నదాత కష్టాలు వర్ణణాతీతంగా మారాయని వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గతంలో ఎన్నడూ లేని రీతిలో విత్తనం నుంచి ఎరువులు, పంట విక్రయం వరకు రైతాంగం రోడ్డెక్కే పరిస్థితులు ఏర్పడ్డా ఏ ప్రజాప్రతినిధికీ పట్టడం లేదని విమర్శించారు.గతంలో ఎన్నడూ లేని విధంగ జిల్లాలో ఈ ఏడాది లక్ష ఎకరాలు బీడుగా పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. సాగు చేసిన పంటలు దిగుబడులు రావడం లేదని, వచ్చిన పంటను అమ్ముకుందామన్నా గిట్టుబాటు ధరలు ఉండడం లేదని చెప్పారు. కనీస మద్దతు ధర ప్రకటించినా ఒక్క పంటనూ మద్దతు ధరకు కొనుగోలు చేయలేదనివిమర్శించారు.మరోవైపు రైతులను ఆదుకునే విషయంలో సీఎం చంద్రబాబు మాటలకే పరిమితం అవుతున్నారని,రైతులు మీసాలు మెలేసేలా చేస్తానని చెబుతున్నా వాస్తవానికి కూటమి ప్రభుత్వం అండతో దళారులు మాత్రమే మీసాలు మెలేస్తున్నారని విమర్శించారు.అదే విధంగా జిల్లాలో అరటి రైతుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు.వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రత్యేక రైళ్లు వేసి, సబ్సిడీలు అందించి అరటి, చీనీ పంటలను ఎగుమతి చేశారన్నారు. గతంలో అరటి టన్ను రూ.30 వేలు పలికితే నేడు రూ.2 వేలకు పడిపోయినా ప్రభుత్వంలో చలనం లేకపోవడం సిగ్గుచేటన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి ఏ పంటకైనా మద్దతు ధర కల్పించారా? అని ప్రశ్నించారు. జిల్లా రైతాంగం దయనీయ పరి స్థితుల్లో రోడ్డుమీదకు వస్తుంటే ప్రజాప్రతినిధులు మాత్రం ప్రతిపక్షాలను విమర్శించడానికి మాత్రమే పరిమితం అవుతున్నారని ఆయన మండిపడ్డా రు.ధైర్యముంటే గ్రామాల్లో రైతుల వద్దకు వెళ్దాం రండి అని సవాల్ విసిరారు. రా ష్ట్రంలో వ్యవసాయ శాఖ మంత్రి వ్యవసాయం తప్పితే అన్నీ మాట్లాడతారని ఎద్దేవా చేశారు. రాయలసీమను హార్టికల్చర్ బోన్‌గా కాదు.. రైతుల ఆత్మహ త్యలకు నిలయంగా మార్చొద్దని సూచించారు. రైతులు పండించిన అన్ని పంటలను కనీస మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి రోడ్ల దిగ్బంధనం చేస్తామని హెచ్చరించారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆత్మస్థైర్యం కోల్పోవద్దని, మీ తరఫున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీతో పాటు ఇతర పార్టీలు కూడా పోరాటాలు చేస్తాయని స్పష్టం చేశారు. ఇందుకోసం త్వరలో కార్యాచరణ ప్రకటిస్తామని ఆయన స్పష్టం చేశారు. విలేకరుల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అలమూరు శ్రీనివాసరెడ్డి,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి, క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ విజయ్ కుమార్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గోవుల పుల్లయ్య,కార్పొరేటర్లు శేఖర్ బాబు,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

ఉపాధ్యాయుడిగా మారి...విద్యార్థుల్లో ఉత్సాహం నింపిన జిల్లా కలెక్టర్
బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయండి 4 >>

02ATP02_02ATP02.qxd 02-12-2025 PM 11:51 Page 1



## కోటి సంతకాల పుస్తకాలు అందజేత




కోటి సంతకాల పుస్తకాలు వేణురెడ్డికి అందజేస్తున్న మింటు

హిందూపురం టౌన్ డిసెంబర్ 02 ప్రభాతవార్త

హిందూపురం మున్సిపాలిటీ 18వ వార్డుకు సంబంధించిన కోటి సంతకాల సేకరణ పుస్తకాలను, వార్డు కమిటీ సభ్యుల జాబితాను మంగళవారం 18వ వార్డు ఇంచార్జ్, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు మనోజ్ (మింటూ) వేణురెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా వేణురెడ్డి మాట్లాడుతూ కోటి సంతకాల సేకరణ పుస్తకాలను పూర్తి చేసి అందించినందుకు మింటును అభినందిస్తూ ప్రతి ఒక్క నాయకుడు త్వరగా నియోజకవర్గ కార్యాలయానికి కోటి సంతకాల పుస్తకాలను అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు ఇన్చార్జ్ శంకరయ్య, జంగం చందు, శివ, సుహేల్, మారుతి ప్రసాద్, మహేష్, అభిషేక్, లోకేష్, అమర్, సౌరబ్, బెన్నీ, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గంగ పూజ వేడుకలు



గంగా పూజ నిర్వహిస్తున్న దృశ్యం

అమరాపురం డిసెంబర్ 2 ప్రభాతవార్త

మండల పరిధిలోని పుల్లికుంట గ్రామం నందు మంగళవారం హనుమాన్ జయంతి వేడుకల్లో భాగంగా స్వామివారి ఉత్సవ మూర్తిని దేవాలయం నుండి మేళ తాళాలతో ఊరేగింపుగా ప్రత్యేక రథంలో గ్రామ సమీపంలోని వంకలో గ్రామస్తులు సమక్షంలో గంగా పూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. పురాతన ఆచారాల ప్రకారం స్వామి వారి విగ్రహ మూర్తికి గంగా పూజ మరియు మహిళలచే హారతి ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారి ఉత్సవమూర్తిని గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. బెంగళూరు లో ఉపాధి కోసం వెళ్ళిన యువకులు హనుమజ్జయంతి వేడుకల్లో పాల్గొని స్వామి వారి ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు.

## చెరువును పరిశీలించిన తహశీల్దార్



చెరువును పరిశీలిస్తున్న దృశ్యం

రొళ్ల డిసెంబర్2 ప్రభాత వార్త

మండలంలోని చిగమతిఘట్ట గ్రామ పరిదిలోని చెరువును స్థానిక తాహశీల్దార్ షేక్షావలి మంగళవారం పరిశీలించారు. ఇటీవల్ల చెరువు ఆక్రమణకు గురైనట్లు ఫిర్యాదులు రావడంతో ఆయన స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు.ఎ రిశీలించిన అనంతరం తాహశీల్దార్ మాట్లాడుతూ చెరువులో ఎలాంటి శాశ్వత నిర్మాణాలు జరగలేదని అయితే కొంతమంది గొర్రెల కాపరులు రాత్రివేళలో కంచెవేసుకొని ఉన్నట్టుగా గుర్తించి వాటిని తీసివేయాలని గొర్రెల కాపారులకు ఆదేశించినట్లు తాహశీల్దారు పేర్కొన్నారు. ఆక్రమణలు ఏవైన జరిగి ఉన్నట్టు అయితే వీటిపై సత్వరమే సర్వే చేయించి వాటికి హద్దులను నిర్దేశించి బౌండరీ ట్రంచస్ హద్దుల వెంబడి చెయ్యాలని స్థానిక ఎంపీడీవోకు సూచించారు. మండలంలో 5మైనర్ ఇరిగేషన్ చెరువులు, 20 పంచాయితీ రాజ్ చెరువులు మరి కొన్ని నీటి కుంటలు ఉన్నట్టు తెలిపారు.చెరువు సమీపంలో ఏవైన ఆక్రమణలు గానీ అన్యాక్రాంతము గానీ జరిగినట్టు భావిస్తే వెంటనే తహశీల్దారు దృష్టికి ప్రజలు తీసుకురావాలని కోరారు. ప్రజల ఫిర్యాదు మేరకు సత్వరమే సర్వే చేయించి ఏవైన ఆక్రమణలు ఉన్నట్టు అయితే జీవో నెంబర్:188 పంచాయితీ రాజ్ డిపార్ట్మెంటు వారి నియమానుసారం నోటీసులు ఇచ్చి పంచాయితీ రాజ్, రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్ డిపార్ట్మెంట్ వారు అక్రమణాలు తొలగిస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ శ్రీనివాసులు,ఏఎస్ఐ ఇదాయతుల్లా,స్థానిక టిడిపి నాయకులు ఉగ్రే గౌడ్, బిలియన్న పాల్గొన్నారు.

## వాహన తనిఖీలు నిర్వహించిన పోలీసులు

అనంతపురం రూరల్, డిసెంబర్ 02 ప్రభాతవార్త




వాహన తనిఖీలు నిర్వహిస్తున్న దృశ్యం

అనంత రూరల్ మండలం రాచనపల్లి పంచాయతీ సిండికేట్ నగర్ సమీపంలో రూరల్ మండలం ఎస్సై సి.బాబు ఆధ్వర్యంలో మంగళవారం పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించి, లైసెన్స్ వాహన రికార్డులను పరిశీలించి లైసెన్స్ లు, రికార్డు లేని వాహనదారులకు చలానాలు విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సి. బాబు మాట్లాడుతూ ఫోర్ వీలర్ నడిపే ప్రతి ఒక్క వాహనదారుడు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించడంతో పాటు లైసెన్సులు కలిగి వాహనాలు నడపాలని, అదేవిధంగా టు వీలర్ వాహనదారులు కూడా లైసెన్సు కలిగిఉండడంతోపాటు నడిపే తప్పకుండా హెల్మెంట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు.

## గ్రీన్ ఫీల్డ్ హైవే పనుల్లో...టిప్పర్‌పై నుంచి పడిన ఛత్తీస్‌ఘడ్ బాలిక

- పరిస్థితి విషమం...హిందూపురంకు తరలింపు

గోరంట్ల, డిసెంబర్ 2 ప్రభాతవార్త

గోరంట్ల మండల పరిధిలో జరుగుతున్న గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవేలో రోజు వారి కూలి నిమిత్తం పనిచేస్తున్న మైనర్ బాలిక నేష (17) టిప్పర్ లారీపై నుంచి కిందపడి తీవ్ర గాయాల పాలైంది. వివరాలు ఇలా వున్నాయి. మండలంలోని కొండాపురం పంచాయతీ పరిధిలోని మల్లెల గ్రామ సమీపంలో జరుగుతున్న గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా మంగళవారం ఒకటి టిప్పర్‌పై ప్రయాణిస్తూ ఒక్కసారిగా కిందపడి ఆ బాలిక తీవ్ర గాయాల పాలైంది. బాలికను హుటాహుటిన గోరంట్ల ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హిందూపురం తరలించారు. అయితే తీవ్రంగా గాయపడ్డ బాలిక ఇటీవలే ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం నుంచి దిన కూలి కోసం వచ్చిందని క్షతగాత్రురాలు చెల్లెలు చరిత ఆసుపత్రిలో తెలిపారు. పోలీసుల దర్యాప్తులో పూర్తి వాస్తవ విషయాలు తెలియాల్సి ఉంది.



తీవ్రంగా గాయపడిన బాలిక

## చందమూరి ఇంట...నూతన దంపతులను ఆశీర్వదించిన మంత్రి సవిత

-మంత్రిని సన్మానించిన సుబ్బారెడ్డి కుటుంబీకులు...తేనేటి విందులో మంత్రి



మంత్రిని ఆహ్వానిస్తున్న నూతన దంపతులు

గోరంట్ల, డిసెంబర్ 2 ప్రభాతవార్త

గోరంట్ల మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జవుకులదిన్నె గ్రామానికి చెందిన చందమూరి సుబ్బారెడ్డి కుమారుని వివాహం ఇటీవల జరిగిన నేపథ్యంలో ఆ నూతన దంపతులను ఆశీర్వదించేందుకై రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ మంగళవారం పట్టణంలోని సుబ్బారెడ్డి నివాసానికి చేరుకొని నూతన దంపతులను ఆశీర్వదించారు. మంత్రి రాక సందర్భంగా ఆమెకు సుబ్బారెడ్డి కుటుంబీకులు ఘన స్వాగతం పలుకుతూ పుష్పగుచ్ఛాలు అందజేసి ధన్యవాదాలు తెలుపుతూ మంత్రిని సన్మానించారు. ఈ నేపథ్యంలో నూతన దంపతులకు ఆమె శుభాకాంక్షలు తెలియజేస్తూ సుబ్బారెడ్డి ఇంట తేనేటి విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, టిడిపి రాష్ట్ర నాయకులు, స్టేట్ డైరెక్టర్ శ్రీనివాసులు, పులేరు సోమశేఖర్, మాజీ సర్పంచు నరేష్, కమ్మవారిపల్లి సుధాకర్‌రెడ్డి, జనసేన మండల అధ్యక్షులు సంతోష్, పచ్చా అశోక్, కమలాకర్, పసుపులేటి శ్రీనివాసులు, సింగిల్ విండో డైరెక్టర్ నబిరసూల్, బూదిలి లక్ష్మీపతి, బ్రహ్మాచారి, కురుబ మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

## 10 డేస్‌లో...ఇంటి హద్దుల సర్వే పూర్తి కావాలి

-వడిగేపల్లి పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన... జిల్లా పంచాయతీ అధికారి సమత



పంచాయతీ కార్యాలయంలో డిపిఓ

గోరంట్ల, డిసెంబర్ 2 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా జరుగుతున్న సంయుక్త సర్వే (ఇంటి హద్దుల నిర్ధారణ) ప్రక్రియ త్వరితగతిన 100 శాతం పూర్తి కావాలని జిల్లా పంచాయతీ అధికారి సమత సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. మండల పర్యటనలో భాగంగా ఆమె స్థానిక ఎంపిడిఇఓ కమలాబాయితో కలిసి మండలంలోని వడిగేపల్లి పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచు నరసింహమూర్తితో పాటు పంచాయతీ కార్యదర్శి నాగార్జునరెడ్డి, సచివాలయం సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సంయుక్త సర్వే ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటివరకు దాదాపుగా 70 శాతం సర్వే పూర్తి చేశామని సర్వే సిబ్బంది ఆమెకు తెలియజేశారు. దీనిపై ఆమె స్పందిస్తూ త్వరగా మిగిలిన 30 శాతం సైతం సర్వే పది రోజుల్లోపు పూర్తి చేయాలని సమన్వయంతో లక్ష్యాన్ని సాధించాలని ఆమె వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## వివిధ కార్యక్రమాలను పరిశీలించిన డ్వామా పిడి, ఏపిఓ, పంచాయితీ సెక్రెటరీ



కార్యక్రమాలను పరిశీలిస్తున్న దృశ్యం

బెలుగుప్ప, డిసెంబర్ 2 ప్రభాతవార్త

ఉపాధి పనులకు సంబంధించి గోకుల షెడ్డు, పల్లెవనం బుగుమ్మ గ్రామంలో అంకంపల్లి పల్లెవనం డ్వామా పిడి, ఏపీవో పరిశీలించారు. వీరితోపాటు పంచాయతీ సెక్రెటరీ, గ్రామ నాయకులు పురుషోత్తం నాయుడు శంకరయ్య కిష్టయ్య, శీన, ఈశ్వర్, వేణుగోపాల్ వీరితోపాటు రామ సాగరం నాయకులు ఎర్రి స్వామి ఎర్రయ్య గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ వన్నూరు స్వామి, పిడి సలీం భాష, పంచాయతీ సెక్రటరీ వెంకటేశులు, ఎపిఎం మురళి కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ...

1,64,500 విలువ గల ఎరువుల అమ్మకాలు నిలిపివేత..

ధర్మవరం రూరల్ డిసెంబర్ 2, ప్రభాతవార్త



ఎరువులు దుకాణంలో తనిఖీ నిర్వహిస్తున్న వ్యవసాయ అధికారులు

ధర్మవరం మండలం కేంద్రంలోని ఎరువుల దుకాణాలను ఇంటర్నల్ స్క్వాడ్స్ లో భాగంగా హిందూపురం సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణయ్య మంగళవారం ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలు భాగంగా పట్టణంలో బాలాజీ ఫర్టిలైజర్స్, వై టి ఆర్ అగ్రి సొల్యూషన్స్,మన గ్రోమోర్ సెంటర్ మరియు సిరి వెంకట్ ఫర్టిలైజర్స్ దుకాణాలను తనిఖీ నిర్వహించారు. సిరి వెంకట్ ఫర్టిలైజర్స్ దుకాణం ఎరువుల నిల్వలో వ్యత్యాసం కారణంగా రూ.1,64,500 విలువగల ఎరువుల అమ్మకాలు నిలుపుదల చేయడం జరిగిందని ఇంటర్నల్ స్క్వాడ్ అధికారి హిందూపురం సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణయ్య వెల్లడించారు. రైతులకు అందించే ఎరువులలో దుకాణదారులు నిబంధనలో తప్పకుండా పాటిస్తూ ధరల పట్టికను రైతులకు కనిపించే విధంగా దుకాణం ముందు బాగాన అందుబాటులో ఉంచాలని ఆయన దుకాణదారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ముస్తఫా మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## మడకశిర తాసిల్దారుగా కళ్యాణ్ చక్రవర్తి.

మడకశిర టౌన్ డిసెంబర్ 2 ప్రభాతవార్త.



మడకశిర తాసిల్దారుగా కళ్యాణ్ చక్రవర్తి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇతను గుడిబండ మండల డిప్యూటీ తాసిల్దార్ గా పనిచేస్తూ ఉన్నారు. ఇతనిని మడకశిర ఎఫ్ఎసి తాసిల్దార్ గా నియమించారు.

## బడి బస్సు భద్రతే .. పాఠశాల పిల్లలకు రక్షణ..!

పాఠశాల యాజమాన్యానికి ఆర్టీవో సూచన..




పాఠశాల బస్సులను తనిఖీ చేస్తున్న ఆర్టీవో రాణి

ధర్మవరం రూరల్ డిసెంబర్ 2 ప్రభాతవార్త

బడి బస్సు భద్రతతో పాఠశాల పిల్లలకు రక్షణ కల్పించాలని ఆర్టీవో రాణి పాఠశాల యాజమాన్యానికి సూచించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని నాగలూరు గ్రామం వద్ద పి సి ఎం ఆర్ రూప రాజా కాన్సెప్ట్ స్కూల్ నందు మంగళవారం ఆమె పాఠశాల బస్సులు తనిఖీ చేశారు. ప్రమాదాలు జరిగినప్పుడు బస్సులో మంటలు వ్యాపించినప్పుడు వాటిని అదుపు చేయడానికి ఉంచిన ఆక్సిజన్ సిలిండర్‌ను ప్రయోగాత్మకంగా పరిశీలన చేశారు. అనంతరం ప్రమాదంలో జరిగినప్పుడు ప్రథమ చికిత్స బాక్స్ ను, బస్సు కండిషన్, అత్యవసర ద్వారం వద్ద గ్లాసును బద్దలు కొట్టడానికి ఉంచిన హైమర్ ను ఆమె పరిశీలన చేశారు. డ్రైవర్ యొక్క కండిషన్ కూడా ఆమె అడిగి తెలుసుకున్నారు. బడి బస్సులో అన్ని సక్రమంగా ఉండడంతో రవాణా శాఖ ఇన్స్పెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి పాఠశాల యాజమాన్యం తూచా తప్పకుండా రవాణా శాఖ ఆదేశించిన నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చునని తెలిపారు. అనంతరం బస్సు డ్రైవర్లకు సూచనలు సలహాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ హర్ష ప్రధానోపాధ్యాయుడు నరేష్ కుమార్ రెడ్డి కరస్పాండెంట్ నాగమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పర్లపల్లిలో నీటి సమస్యను తీర్చిన సర్పంచు



చిత్రావతి నదిలో బోరు ఏర్పాటు చేస్తున్న సర్పంచు జిల్లా కరుణాకర నాయుడు

బత్తలపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త

బోరు బావి పాడుబడి పోవడంతో నీటి సమస్యతో అల్లాడుతున్న ఉప్పర్లపల్లి గ్రామానికి నీటి సమస్యను గ్రామసర్పంచు చల్లా కరుణాకర్నాయుడు తీర్చినట్లు గ్రామస్తులు తెలిపారు. చిత్రావతి నది నుంచి గ్రామానికి తాగునీరు బోరు బావి ద్వారా సరఫరా అవుతున్నట్లు తెలిపారు. ఆది పాడుబడి పోవడంతో నీటి సమస్య తలెత్తినట్లు తెలిపారు. ఈ విషయాన్ని గ్రామ సర్పంచు చల్లా కరుణాకర్నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన వెంటనే స్పందించి గ్రామ పంచాయతీలో నిధులు లేనందువల్ల మండల గ్రాంటు ద్వారా నీటి సమస్యను తీర్చేందుకు ఎంపీపీ బగ్గిరి త్రివేణి. ఎంపీడీఓ నరసింహనాయుడుతో చర్చించారు. దీంతో రూ.2.50లక్షలు మండల గ్రాంటు కింద మంగళవారం కొత్తగా చిత్రావతి నదిలో బోరు వేసి కొత్త మోటారును బిగించినట్లు తెలిపారు. కొత్తగా పైపులైను. స్టార్టర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నీటి సమస్యపై సర్పంచు దృష్టికి తీసుకువెళ్లిన 24 గంటలలోపు నీటి సమస్యను పరిష్కరించిన సర్పంచు చల్లా కరుణాకన్నాయుడుకు, ఎంపీపీ బగ్గిరి త్రివేణి, ఎంపీడీఓ నరసింహనాయుడుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ యూత్ విభాగం మండల అధ్యక్షులు కొట్టం శేఖర్, అశోక్, కుళ్లాయప్ప, అనిల్, సూడీ, మధుసూదన్రెడ్డి, ప్రవీణ్, ఓం శేబర్, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు వైద్య విద్య భారం కాకూడదు

బత్తలపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త



ఓ గృహిణి నుంచి సంతకాలు తీసుకుంటున్న నాయకులు

మెడికల్ కళాశాలలను ప్రవేటీకరణ చేస్తే పేద విద్యార్థులకు వైద్య విద్య భారం అవుతుందని, వైద్య విద్యను. దూరం చేయకండని వైఎస్సార్సీపీ నాయకులు ముష్టూరు నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఈదుల ముష్టూరు గ్రామంలో ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలోని పార్టీ నేతలు కోటి సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ కళాశాలలు ప్రవేటీకరణ జరిగితే రూ.1లక్ష నుంచి రూ.15 లక్షల ఫీజు చెల్లించే వైద్య విద్యార్థులు కోటి రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. అంతకు ముందు ఆయా గ్రామాలలో ప్రతి ఇంటికీ వెళ్లి మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ చేస్తే ఎదురయ్యే సమస్యలను ప్రజలకు వివరించి సంతకాలు సేకరించారు. చంద్రబాబు తీరు. కూటమి ప్రభుత్వ వైఖరికి నిరసనగా కార్యకర్తలు సంతకాలు సేకరణ చేపట్టగా ప్రజలు కూడా పెద్ద ఎత్తున తరలివచ్చి సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన వైఎస్సార్ సిపీ నాయకులు ముష్టూరు సుధాకరరెడ్డి, పాటిల్ ఓబిరెడ్డి, ప్రభాకరరెడ్డి, చిట్టిబాల మనోహరెడ్డి, కుమ్మర శ్రీరాములు, బోయ సాంబశివుడు. కొట్టాల నరసప్ప, చంద్ర, సాంబశివుడు. పెద్దన్న, ఈశ్వరయ్య, కాటమయ్యలతో పాటు. పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల అభివృద్ధికి కృషి చేస్తాం

అగళి డిసెంబర్2 ప్రభాతవార్త

శ్రీ కేజీ గుప్తా కళాశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని కళాశాల అధ్యక్షులు గోవిందప్ప అన్నారు దాదాపు కోటి రూపాయల వ్యయంతో నూతన కళాశాల భవనాలను నిర్మిస్తామని తెలిపారు మార్చి నెలలో ఈ నిర్మాణాలను పూర్తి చేస్తామన్నారు కళాశాలలో పీజీ సెంటర్ తీసుకురావడానికి కమిటీ సభ్యులు పాటుపడుతున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వెంకటేష్ బాబు శ్రీనివాస్ హనుమంతరాయప్ప కృష్ణప్ప శివప్ప రవికుమార్ రంగనాథప్ప ప్రిన్సిపాల్ రఘురాం పాల్గొన్నారు

## అసురక్షిత విద్యుత్ పరిస్థితుల్లో హెల్ప్‌లైన్ నెంబర్‌ను వినియోగించుకోండి

- డయల్ యువర్ ఎస్ఇ కార్యక్రమానికి 22 ఫిర్యాదులు
- విద్యుత్ శాఖ ఎస్ఇ సంపత్‌కుమార్

పుట్టపర్తి, డిసెంబర్ 02, ప్రభాతవార్త



విద్యుత్ శాఖ ఎస్ఇ సంపత్‌కుమార్

ప్రజలు ఏవైనా అసురక్షిత విద్యుత్ పరిస్థితులు, తెగిపోయిన విద్యుత్ లైన్‌లు, విద్యుత్ అంతరాయలపై హెల్ప్‌లైన్ నెంబర్ 1912కు ఫోన్ చేసి తెలియజేయాలని శ్రీసత్యసాయి జిల్లా ఎపిఎస్‌పిడిసిఎల్ విద్యుత్ శాఖ ఎస్ఇ సంపత్‌కుమార్ వినియోగదారులను అభ్యర్థించారు. మంగళవారం సిఎండి ఆదేశాల మేరకు, వినియోగదారుల్లో సానుకూల ప్రజాభిప్రాయాన్ని పెంపొందించుటకై "డయల్ యువర్ ఎస్ఇ" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఇ మాట్లాడుతూ, ప్రతి వారంలో మంగళవారం, శుక్రవారం రెండు రోజులు నిర్వహిస్తున్నామన్నారు. మంగళవారం నిర్వహించిన డయల్ యువర్ ఎస్ఇ కార్యక్రమంలోమొత్తం 22 ఫిర్యాదులు స్వీకరించడం జరగిందన్నారు. వీటిలో కదిరి డివిజన్ - 8, హిందూపూర్ డివిజన్ - 4, పుట్టపర్తి డివిజన్ - 10ఫిర్యాదులు అందాయన్నారు. ప్రధానంగా వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లు జారీ చేయడం , ఎలక్ట్రికల్ లైన్ షిఫ్టింగ్‌వంటి ఫిర్యాదులు అందాయన్నారు. ప్రతి ఫిర్యాదును కేసు వారీగా పరిశీలించి, అత్యంత ప్రాధాన్యతతో త్వరితగతిన పరిష్కరించబడుతుందన్నారు. ప్రజలు తడిచేతులతో విద్యుత్ పరికరాలు తాకరాదని, పిడుగులు, వర్షం పడేటప్పుడు చెట్లక్రింద, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద నిలబడరాదని, పడిపోయిన విద్యుత్ స్థంభాలు, లైన్ల నుండి దూరంగా ఉండాలని, రబ్బరు చెప్పులు వాడాలని, పిల్లలు విద్యుత్ పరికరాలు, మోటార్లు, విద్యుత్ సరఫరా ఉన్న బహిర్గత వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఆడుకోరాదని సూచించారు. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని విద్యుత్ ప్రమాదాల బారి పడకుండా అప్రమత్తంగా ఉండాలని ఆయనకోరారు.

## సిఐటియు ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలని గోడపోస్టర్ల విడుదల



ఆల్ ఇండియా మహాసభల గోడపత్రులను ఆవిష్కరిస్తున్న దృశ్యం

శ్రీ సత్య సాయి జిల్లా (వైద్యము) డిసెంబర్ 2 ప్రభాతవార్త:

సిఐటియు ఆల్ ఇండియా మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం పుట్టపర్తి మండలంలోని ఏనుములపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గోడపోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు చెన్నె కృష్ణమ్మ, సిఐటియు జిల్లా కార్యదర్శి పైపల్లి గంగాధర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖపట్నంలో ఈ నెల 31 నుండి జనవరి 4 వరకు జరగనున్న సిఐటియు 18వ మహాసభలకు కార్మికులు భారీగా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్స్ కారణంగా కార్మికులు ఎదుర్కొనే భవిష్యత్తు సమస్యలపై నాయకులు వివరంగా చర్చించారు. అనంతరం స్థానిక కార్మిక సమస్యలపై కూడా సమీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు మంజుల, సావిత్రి, అనురాధ, గాయత్రి, సుజాత, కృష్ణవేణి, నీరజ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ 5000 ఆర్థిక సహాయము

అనంతపురం రూరల్, డిసెంబర్ 02 ప్రభాతవార్త



మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

అనంత రూరల్ మండలం రుద్రంపేట పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికురాలుగా పనిచేసే నారాయణమ్మ భర్త ఆకస్మితంగా మరణించారు. మరణించిన విషయం తెలుసుకున్న ఎంఎస్ఎస్ సేవా సంస్థ అధ్యక్షులు సాదిక్ వలి స్థానిక వైఎస్ ఆర్సిపి ఎంపీటీసీ మహబూబ్ బీ మృతుని ఇంటికివెళ్లి పార్థివదేహానికి పూల మాలవేసి నివాళులర్పించి అంత్యక్రియలకు తక్షణ సహాయంగా వారి కుటుంబం సభ్యులకు ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ వారు ఎంపీటీసీ మహబూబ్ బీ చేతుల మీదుగా రూ.5వేలు నగదు అందజేశారు.ఎంపీటీసీ మహబూబ్ బీ మాట్లాడుతూ మృతుని కుటుంబానికి వైయస్సార్ సిపి పార్టీ, అదేవిధంగా అనంత అర్బన్ మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

బర్త్ సర్టిఫికెట్‌లు హ్యాక్ చేశారని

## నోడల్లా అధికారి ఆకస్మిక తనిఖీ

అగళి డిసెంబర్ 2 ప్రభాతవార్త

కొమరేపల్లి సచివాలయంలో దాదాపు 3981 బర్త్ సర్టిఫికెట్లను హ్యాక్ చేశారని ఫిర్యాదు అందడంతో నోడల్ అధికారి కలందర్ కొమరేపల్లి సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు తనిఖీ చేసిన సందర్భంగా అక్కడున్న సెక్రెటరీ నాకు సంబంధం లేదని నేను సెప్టెంబర్ 14 2025 నుండి ఇక్కడ పని చేస్తున్నానని అప్పటినుండి ఇప్పటివరకు ఒక భర్త సర్టిఫికెట్ మాత్రమే నేను పంపిణీ చేశానని ఈ వేలాది బర్త్ సర్టిఫికెట్ల పంపిణీ సెప్టెంబర్ 14 2025 కు ముందు జరిగిందని ఈ విషయాన్ని నేను నోడల్ అధికారికి తెలియజేసినట్లు తెలిపారు మొత్తంగా డీఆర్పీ యాప్ ను హ్యాక్ చేసినట్లు తెలుస్తుందని సదరు పరిశీలనకు వచ్చిన అధికారికి కార్యదర్శి తెలిపినట్లు సమాచారం.

జిల్లా ఆసుపత్రుల్లో వైద్య సేవల మెరుగుదల, భవన నిర్మాణ పనుల ప్రగతిపై

## అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలి

- జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్



సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీ సత్య సాయి జిల్లా (వైద్యము) డిసెంబరు 2 ప్రభాతవార్త

జిల్లా ఆసుపత్రుల్లో వైద్య సేవల మెరుగుదల, భవన నిర్మాణ పనుల ప్రగతిపై అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ వైద్య శాఖ అధికారులను ఆదేశించారు.మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ హాలులో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా వైద్య సేవలు, ఆసుపత్రి భవన నిర్మాణ పురోగతి, శానిటేషన్ మెరుగుదలపై వైద్యాధికారులతో సమీక్ష సమావేశం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ వైద్య సేవలను ప్రజల అంచనాలకు అనుగుణంగా మరింత మెరుగుపరచేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆసుపత్రుల్లో టెస్టులు, మందులు, అత్యవసర సేవలు నిరంతరంగా అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని డిసిహెచ్ఎస్ మరియు డిఎంహెచ్వో కి సూచించారు. వైద్య సిబ్బంది హాజరు, రోగుల సేవల్లో శ్రద్ధ పెట్టాలని, ఆసుపత్రుల లోపల, పరిసరాలలో మెరుగైన పారిశుద్ధ్యం ఉండాలని చెప్పారు.జిల్లాలో ఆసుపత్రులలో జరుగుతున్న మౌలిక వసతుల పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే భవన నిర్మాణాల పురోగతిలో వేగం పెంచాలని, నాణ్యతపై తప్పనిసరిగా దృష్టి పెట్టాలన్నారు.ధర్మవరం భవనం ప్రధాన నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో మిగతా పనులను షెడ్యూల్ ప్రకారం ముగించాలని సూచించారు. కొత్త ఆసుపత్రి భవనాల్లో ప్లాస్టరింగ్, పెయింటింగ్, ఫ్లోరింగ్, ఎలక్ట్రికల్ పని వంటి అంశాలను సమయానికి పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచనలు జారీ చేశారు.మడకశిర, కదిరి, తనకల్లు, పెనుకొండ, నల్లమడ ఆసుపత్రి భవనాల్లో జరుగుతున్న పనులను ప్రాధాన్యంతో తీసుకుని మార్చి చివరి నాటికి పూర్తి చేసేలా కృషి చేయాలన్నారు. అలాగే, ప్రతి ఆసుపత్రి అవసరాలు, బడ్జెట్ ప్రతిపాదనలు, ఖాళీ ఉద్యోగాల వివరాలను సమగ్రంగా సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా ప్రజలకు మరింత మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రాధాన్యత లక్ష్యమని, ఇందుకు అన్ని విభాగాలు బాధ్యతగా పని చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో డిసిహెచ్ఎస్ డా.మధుసూదన్, డిఎంహెచ్వో ఫైరోజా బేగం, వైద్యాధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

04ATP02_04ATP02.qxd 02-12-2025 PM 11:37 Page 1



## బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయండి

**- ఆర్అండ్‌బీ అధికారులును ఆదేశించిన రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్**

**- కణేకల్లు క్రాస్ నుండి గుంతకల్లు రోడ్డు వరకు జరుగుతున్న రోడ్డు పనుల పరిశీలన**

ఉరవకొండ, డిసెంబరు 2 ప్రభాతవార్త

రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతగా వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశించారు. ఉరవ కొండ పట్టణంలోని కణేకల్లు క్రాస్ నుండి గుంతకల్లు రోడ్డు వర కు జరుగుతున్న బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను సోమ వారం ఉదయం ఆయన పరిశీలించారు. కణేకల్లు క్రాస్ నుంచి గుం తక ల్లు రోడ్డు వరకు 3 కిలోమీటర్ల మేర బైపాస్ రోడ్డు పనులను చేపట్టగా ఇప్పటికే సగానికిపైగా పనులు పూర్తి అయ్యాయని ఆర్అండ్‌బీ అధికారులు మంత్రికు వివరించారు. ఇప్పటికే కణేకల్లు క్రాస్ నుండి 900 మీటర్లు మెటల్ రోడ్డు పూర్తికాగా, మరో 400 మీటర్ల మేర రోడ్డు ముందుకు వెళ్లేందుకు సర్వే చేపట్టాల్సి ఉందన్నారు. దీంతో స్పందించిన మంత్రి పయ్యా వుల కేశవ్ సర్వేను ఒకటి రెండు రోజుల్లో పూర్తి చేసి పనులు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బీ ఏఈ నాగభూషణం, మేస్త్రీ సుంకన్న, మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి గౌస్‌సాహెబ్, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్



అధికారులు సూచనలు చేస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

## కూటమి ప్రభుత్వం సంక్షేమ ధోరణికి నిదర్శనం సీఎంఆర్ఎఫ్ సాయం

శింగనమల డిసెంబర్ 02 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం సంక్షేమ ధోరణికి నిదర్శనం సీఎంఆర్ఎఫ్ సాయం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజల కష్టాల్లో తోడుగా మేమున్నా మంటూ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ చేతుల మీదుగా లబ్ధిదారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నార చంద్రబాబునాయుడు మంజూరు చేసిన 14,15, 466 రూపాయల చెక్కులను పంపిణీ చేసినారు. మండలం పరిధిలోని ఉల్లికల్లు గ్రామానికి చెందిన పాలకుల వెంకటరమణకి ఎమ్మెల్యే బండారు శ్రావణి రూ. 1,20,000/ సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సహాయం అందుకో వడంతో ఆయన కుటుంబం హర్షం వ్యక్తం చేశారు. ప్రజల సమస్య లను ఆలస్యం చేయకుండా పరిష్కరించే కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షే మం, సేవలపై స్థానికులు ప్రశంసలు కురిపించారు. ప్రజలు ఎవరైనా ఇబ్బంది పడితే వెంటనే స్పం దించి, అర్జీలు స్వయంగా పరిశీలించి సహా యాన్ని ఇంటికే చేరవేసే విధంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పనిచేస్తున్న తీరు అందరికీ ఆదర్శంగా మారిం దని ప్రజలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపిమండల కన్వీనర్ మారుతీ నాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉల్లికల్లు రంగారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాసులు చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

## పాఠశాల ఆవరణలోకి అనధికారిక వ్యక్తులకు అనుమతి లేదు

**ఒకవేళ అనుమతిస్తే ఆ విద్యా సంస్థ పై చర్యలు తీసుకుంటాం జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. ప్రసాద్ బాబు హెచ్చరిక**

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 2 ప్రభాతవార్త

ప్రాఠశాల ఆవరణలోకి అనధికారిక వ్యక్తులు ప్రవేశించకుండా విద్యాసంస్థ సంబంధిత కార్యకలాపాలకు ఎటువంటి ఆటంకం కలుగకుండా ఉండేందుకు పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ వి. విజయరామరాజు ఆదేశాలను జారీ చేశా రని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. ప్రసాద్ బాబు మంగళవారం ఒక ప్రకట నలో తెలిపారు.

తల్లిదండ్రులు లేదా పాఠశాల నిర్వహణ కమిటీ ఎస్ఎంసీ సభ్యులు తప్ప ఇతర ఏ ఒక్క వ్యక్తికి లేదా బృందానికి పాఠశాల ఆవరణలోకి ఎట్టి పరిస్థితులలోనూ ప్రవేశం అనుమతించబడదు. ఎవరైనా విరాళాలు లేదా వస్తువులు ఇవ్వాలనుకుంటే వాటిని నేరుగా ప్రధాన ఉపాధ్యాయులు, ప్రధానో పాధ్యాయులకు మాత్రమే సమర్పించాలన్నారు. విద్యార్థులతో వ్యక్తిగతంగా సంభాషించడం లేదా తరగతి గదిలోకి ప్రవేశించడం కచ్చితంగా నిషేధించ బడిందన్నారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలసి ఫోటోగ్రాఫ్ లు తీయటం పూర్తిగా నిషేధించబడిం దన్నారు. ఇదివరకే జిల్లా విద్యాశాఖ అధికా రి అనంతపురం ఉత్తర్వులు జారీ చేశారన్నారు. అయిన కొంతమంది ప్రధా నోపాధ్యాయులు /ప్రిన్సిపల్స్ ఉత్త ర్వులను బేఖాతరు చేసి పాఠశాల ఆవరణ ములో బయట వ్యక్తులను అనుమతిస్తున్నారని తన దృష్టికి వచ్చిందన్నారు. ఆదేశాలు బేఖాతర్ చేసే యాజమాన్యములపై క్రమ శిక్షణ చర్యలు తీసుకుంటామని హె చ్చరించారు. అన్ని రకాల ఫిర్యా దులు, వినతులు ,అభ్యర్ధ నలు కేవలం పరిపాలన అధికారికి మాత్రమే సమ ర్పించాలని ,ఉద్యోగులు, సిబ్బం ది లేక విద్యార్థులు తమ గ్రీవెన్స్‌ను సంబ ంధిత విషయాల కోసం ఎట్టి పరిస్థితులలోను బాహ్య వ్యక్తులు లేదా సంస్థలతో ప్రత్యక్షంగా సంభాషించ కూడద న్నారు. పాఠశాల ఆవరణలో రాజకీయ పార్టీలు లేదా సంస్థలకు సంబంధించిన జెండాలు, శాలువాలు, బ్యానర్లు ,పోస్టర్లు వంటి రాజకీయ చిహ్నాలను ప్రదర్శించడం పూర్తిగా నిషేధించబ డిందన్నారు.



జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. ప్రసాద్ బాబు

## ఉపాధ్యాయుడిగా మారి...విద్యార్థుల్లో ఉత్సాహం నింపిన జిల్లా కలెక్టర్

బుక్కపట్నం, డిసెంబరు 2, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో చిన్నారులు, విద్యార్థులకు ఉపాధ్యా యుడిగా మారి చక్కడి బోధన అందించడంతో పాటు చదవు పట్ల మరింత ఉత్సాహం నింపారు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్. మంగళవారం బుక్క పట్నం మండలం లోని పలు ప్రాథమిక పాఠశాలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వము చేపట్టిన ప్రాథమిక సాక్షర త, సంఖ్యా జ్ఞానం (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమములో భాగంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యందు జరుగుతున్న పరీక్షను కలెక్టర్ పరిశీలి ంచారు. పిల్లలు మొదటగా నేర్చుకోవాల్సిన చదవడం -వ్రాయడం -లెక్కలు వంటి మౌలిక నైపుణ్యాలు పెంచుకోవాలని సూచించారు. అలాగే పాముదుర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి 10 వతరగతి విద్యార్థులకు తెలు గు, ఇంగ్లీషు, హిందీ, గణితము విషయాలలో ప్రశ్నలను అడిగారు. బోర్డుపై స్వయంగా ఆంగ్లంలో పార్ట్స్ ఆఫ్ స్పీచ్ గ్రామ ర్, హిందీ భాషను విద్యార్థులకు అర్థమయ్యేలా కలెక్టర్ బోధన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అడిగిన ప్రశ్నలకు పిల్లలు కూడా చక్కగా సమాధా నాలను తెలియజేశారు. ఇంగ్లీ షు, గణితంలో మెలుకువలను తెలియజేశారు. మెగా పిటిఎంలో భాగంగా విద్యార్థులలో విలువల విద్యను పెంపొందించడానికి "విలువల విద్య"అనే పుస్త కములో ని పద్యాలను విద్యార్థి బి.హారికతో చదివించారు. ఈ కార్యక్ర మంలో ఆర్డీవో సువర్ణ, డీఈవో కృష్ణప్ప, ఎంపీడీవో శ్రీనివాసులు, తాసిల్దార్ నరసింహలు, ప్రధానో పాధ్యాయురాలు వెంకటనరసమ్మ, బుక్క పట్నం ఎంఇఓలు 1 గోపాల్ నాయక్, ఎంఇఓ-2 మోహన్ బాబు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



బోర్డుపై వ్రాస్తూ విద్యార్థులకు బోధన చేస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్



చిన్నారితో పుస్తక పఠనం చేయిస్తున్న జిల్లా కలెక్టర్

## అరటి తోటలను పరిశీలించిన జిల్లా ఉద్యాన అధికారి

పుట్లూరు, డిసెంబర్ 2 ప్రభాతవార్త

పుట్లూరు మండలం సురేపల్లి, కడవకల్లు గ్రామాల్లో జిల్లా ఉద్యాన అధికారి ఉమాదేవి మంగళ వారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో రైతులు సాగుచేసిన అరటి తోటలను ఆమె పరిశీలించారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ కంపెనీ ప్రతినిధులు అరటి ఎగుమతి చేయడా నికి పొలాల దగ్గరికే వస్తున్నారని కావున రైతులు నిరుత్సాహం చెందాల్సిన అవసరం లేదన్నారు. గత వారం నుంచి రోజు రోజుకు అరటి ధర పెరుగుతోందన్నారు. అదేవిధంగా కోతకు వచ్చినటువంటి అరటిని సరసమైన ధరలకు రైతులు అమ్ముకోవాలన్నారు. ఎక్కువ రోజులు ఉన్నట్లయితే అరటికాయలు చెట్టు మీదనే మాగుతాయన్నారు. అలాగే ఫ్రూట్ కేర్ యాక్టివిటీ చేసుకోవడం వలన మంచి నాణ్యత ఉండి అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. ఎరువులను నిర్దేశించిన మోతాదులోనే వాడాలన్నారు. కావునా రైతులు తప్పనిసరిగా ఈ జాగ్రతలు పాటించాలని ఆమె తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన సహాయ సంచాలకులు దేవానంద్, ఉద్యానఅధికారి నెట్టి కంటయ్య, ఉద్యాన విస్తరణ అధికారి రామాంజనే యులు, గ్రామ ఉద్యాన సహాయకులు రస్మిత, రైతులు పాల్గొన్నారు.



అరటి పంటను పరిశీలిస్తున్న జిల్లా ఉద్యాన అధికారి ఉమాదేవి

## నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి



నివాళులు అర్పిస్తున్న కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 2 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణానికి చెందిన వైకాపా రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి తండ్రి రంగారెడ్డి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో అనంతపురం పట్టణంలోని సవేరా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసు కున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సవేరా ఆసుపత్రికి వెళ్లి రంగారెడ్డి భౌతికకాయం వద్ద నివాళులు అర్పించి రమేష్‌రెడ్డిని పరామర్శించారు.

## రేషన్‌షాపును తనిఖీ చేసిన సిఎస్‌డిటి



రేషన్‌షాపును పరిశీలిస్తున్న అధికారులు

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 2 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపం లోని గన్నెవారిపల్లి కాలనీలోని ఎఫ్‌పి షాపు 1209034ను సిఎస్‌డిటి మల్లేస్‌ప్రసాద్ మంగ ళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈ పాస్ మిషన్‌లో నిల్వలు, భౌతిక నిల్వలను పరిశీలించారు. పిడిఎస్ బియ్యం 240 కిలోలు, జొన్నలు 5 కిలోలు, రాగులు 230 కిలోలు వ్యత్యాసం వుండడంతో రేషన్‌షాపును సీజ్ చేసి నిల్వలను విఆర్ఒకు స్వాధీనపరిచారు. తదుపరి చర్యల నిమిత్తం 6ఏ కేసు నమోదు చేసి జిల్లా సంయుక్త కలెక్టర్‌కు సిఫారసు చేశారు. ఈ సందర్భంగా సిఎస్‌డిటి మాట్లాడుతూ ఏ స్టోర్ డీలర్ అయినా అవకతవకలకు పాల్పడితే వారిపైన క్రమశిక్షణా చర్యలు తీసుకోవడంతో పాటు సదరు డీలర్ పైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

## తాడిపత్రి తహశీల్దార్‌గా సచిన్ రహర్

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 2 ప్రభాతవార్త

తాడిపత్రి మండల తహశీల్దా ర్‌గా సచిన్ రహర్ (ఐఎఎస్ 2024 బ్యాచ్, ఏసియుటి) మంగళవారం బాధ్యతలు చేపట్టారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆదేశాల మేరకు తాడిపత్రి మండల తహశీల్దార్‌గా సచిన్ రహర్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో వుంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలియచేశారు.



తహశీల్దార్ సచిన్ రహర్

## ఏడిసిప కార్యదర్శి యుగంధర్ రెడ్డికి ఘన సన్మానం

అనంతపురం సిటీ డిసెంబర్ 2,ప్రభాతవార్త.

నూతనంగా ఏడిసిప కార్య దర్శిగా నియమితులైన యుగం ధర్ రెడ్డిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్డీటీ క్రీడా మైదానంలో ఏఎస్వి సెంటర్ కోచ్‌లు ,క్రీడాకారులు, వారి తల్లిద ండ్రులు ఆధ్వర్యం లో ఏడిసిప కార్యదర్శి యుగం ధర్ రెడ్డికి శ్యాలువతో కప్పి పుష్ప గుచ్ఛం అందించి సన్మాని ంచారు. ఆర్డీటీ కోచ్ గా ఎందరినో ఉన్నత స్థాయి క్రీడాకారు లుగా తీర్చిదిద్దిన యుగంధర్ రెడ్డి ఏడిసిప కార్యదర్శి గా నియమితులు కావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కోచ్‌లు ప్రవీణ్, మధు నాయక్, హినా యతుల్లా, పేరెంట్స్ తరపున వర్ల శంకర్, శ్రీనివాస్, గిరి, శేఖర్, రమే ష్, నల్లప్ప, ముత్యాలు, కృష్ణ రెడ్డి, వీర, రవి, మధు తదితరులు పాల్గొన్నారు.



ఏడిసిప కార్యదర్శి యుగంధర్ రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

## గుంటికింద సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక పూజలు

.గార్లదిన్నె, డిసెంబర్ 02 ప్రభాతవార్త:

గార్లదిన్నె మండలం కోటంక గ్రామం లోని గుంటికింద సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వ హించబడ్డాయి. స్వామి వారికి పుష్పాల ంకరణతో అర్చకులు ప్రత్యేక అభిషేకా లు, అర్చనలు నిర్వహిం చి మహానైవే ద్యం సమ ర్పిం చారు. ఆలయ ప్రాంగణం భక్తుల తో సందడిగా మారింది. స్వామి వారి దర్శనానికి పెద్ద సంఖ్యలో విచ్చేసిన భక్తులు ప్రార్థనలు చేసి మొక్కులు సమర్పించారు. ఈ ప్రత్యేక పూజలు ప్రాంతీయులలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పాయి..



ప్రత్యేక అలంకరణలో గుంటికింద సుబ్రహ్మణ్య స్వామి

## ఇల్లూరులో వరి పంటకోత ప్రయోగాలు.

గార్లదిన్నె డిసెంబర్ 02 ప్రభాతవార్త:

ఇల్లూరు గ్రామంలో వరి పంటపై పంటకోత ప్రయోగాలు నిర్వ హించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు అల్తాఫ్ అలీ ఖాన్, మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ ఆధ్వర్యంలో ఏఈఓ హరి ఈ ప్రయోగాన్ని చేపట్టారు. రైతు నాగముని సర్వే నంబర్ 462/2బి-1 పొలంలో నిర్వహిం చిన ప్రయో గంలో 16.2 కిలోల దిగుబడి నమోదైంది. తరువాత సహాయ వ్యవసాయ సంచాలకులు అల్తాఫ్ అలీ ఖాన్ రైతు సేవా కేంద్రం సిబ్బందితో సమావేశమై రబీ పంట నమోదు త్వరగా పూర్తి చేయాలని, పథకాలు రైతులకు సమయా నికి చేరేలా చూడాలని సూచించారు. నేడు ప్రతి రైతు సేవా కేంద్రంలో "రైతన్నా! మీకోసం" గ్రామసభ నిర్వహించి ముఖ్యమంత్రి పంచసూత్రాలు రైతు లకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీవాణి, రైతుసేవాకేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.



వరి పంటకోత ప్రయోగాలు నిర్వ హిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

## మృతి చెందిన అనంతపురం ట్రాఫిక్ కానిస్టేబుల్ కుటుంబానికి సహచర బ్యాచిమేట్ల ఆర్థిక చేయూత

**జిల్లా ఎస్పీ చేతుల మీదుగా 4,31,200 అందజేత**



ఆర్థిక సాయం అందిస్తున్న ఎస్పి

అనంతపురం కలెక్టరేట్ డిసెంబర్ 2 ప్రభాతవార్త

జిల్లాలో ఇటీవల మృతి చెం దిన కానిస్టేబుల్ కుటుంబానికి సహచర బ్యాచిమేట్లు ఆర్థిక చే యూతనందించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ చేతుల మీదు గా మంగళవారం మృతుడి కుటుం బానికి 4,31,200 రూపాయల నగదు అందజేశారు. అనంత పురం ట్రాఫిక్ పోలీసు స్టేషన్లో పని చేస్తున్న సతీష్ కుమార్ ఇటీవలే చనిపోయారు. 2011 బ్యాచ్ నకు చెందిన బ్యాచిమే ట్లు ఆర్థిక సాయం అందించాలనే ఉద్దేశ్యంతో రూ. 4,31,200 నగదు పోగుచేశారు. ఈ మొత్తాన్ని జిల్లా ఎస్పీ చేతులు మీదుగా మృతుడి భార్య మంజు కి ఎస్పీ అందజేశారు. 2011 బ్యాచ్ కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ అభినందించారు. ఈకార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహాక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , గాండ్ల హరినాథ్, ఆనంద్ లు మరియు 2011 బ్యాచిమేట్లు పలువులు పాల్గొన్నారు.

## డిప్యూటీ ఎంపిడిఓ గా అక్బర్ బాధ్యతలు స్వీకరణ

శింగనమల, డిసెంబర్ 02 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపీడిఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెం ట్ గా గత 3 సంవత్సరంల నుం చి విధులు నిర్వహిస్తున్న అక్బర్ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన పదో న్నతుల్లో భాగంగా డిప్యూటీ ఎంపీడీఓగా మంగళవారం శింగన మల ఎంపీ డిఓ కార్యాలయ ంలో నే మరోసారి బాధ్యతలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా ఆయనను ఎంపీడీఓ భాస్కర్. ఏఓ నాగభూషణ్ రెడ్డి. సీనియర్ అసిస్టెంట్ ప్రతాప్. కార్యాలయ సిబ్బంది పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.



పదోన్నతి పొందిన అక్బర్ ను అభినందనిస్తున్న ఎంపీడీఓ భాస్కర్ మరియు అధికారులు.

## అనంతపురం ఎక్సైజ్ స్టేషన్ తనిఖీ చేసిన డిసి నాగమద్దయ్య



అనంతపురం ఎక్సైజ్ స్టేషన్ తనకి చేస్తున్న ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య

అనంతపురం వైద్యం, డిసెంబర్ 2 ప్రభాతవార్త

ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగముద్దయ్య మంగళ వారం అనంతపురం ఇన్ఫోర్స్మెంట్ అధికారి శ్రీరామ్తో కలిసి అనంత పురం నగరం లోని ఎక్సైజ్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సం దర్భంగా ఆయన స్టేషన్ సిఐ సత్యనారాయణ ఎస్సై జయ నర సింహాలతో సమీక్ష చేశారు ఈ సందర్భంగా నవంబర్ నెల జరిగి న క్రయ విక్రయాలు గురించి ఆరా తీశారు కొత్త సంవత్సరం వేడుకలు సంద ర్భంగా అధికారం మద్యం అమ్మకాలపై నిఘా ఉంచాలని అలాగే డిఫెన్స్ మద్యం బెల్ట్ షాపులపై వివరాలు సమూలంగా సేకరించాలని ఆదేశించారు లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు అలాగే పెండింగ్లో ఉన్న కేసులను వేగవంతంగా దర్యాప్తు చేసి చార్జిషీట్లు దాఖలు చేయాలన్నారు

## శ్రీఆంజనేయస్వామికి అభిషేకాలు

తాడిపత్రిరూరల్, డిసెంబర్ 2 ప్రభాతవార్త

తాడిపత్రి మండలం ఆలూరుకోనలో వెలసిన శ్రీకోనవీ రాంజనే యస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అర్చకులు స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలు నిర్వహిం చారు. అనంతరం పలువురు భక్తులు స్వామివారికి ఆకుపూజలు చేయిం చారు. పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించు కున్నారు. అదే విధంగా శ్రీరంగనాథస్వామి, శ్రీషిరిడిసాయిబాబాను దర్శించు కుని పూజ లు నిర్వహించారు. హాజరైన భక్తులు అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు.



ఆంజనేయ స్వామిని అలంకరించిన దృశ్యం

## పంటల బీమాపై అవగాహన

పుట్లూరు, డిసెంబర్ 2 ప్రభాతవార్త

మండలంలోని కడవకల్లు, చెర్లోపల్లి గ్రామాల్లో పంటల బీమా పథకం, రబీ 2025-26 ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకంపై మంగళ వారం ఫ్యూచర్ జనరల్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ వారు అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రబీలో సాగు చేసిన వివిధ పంటలకు బీమా ప్రీమియం చెల్లించాలని రైతులకు తెలియజేశారు. పప్పుశన గకు ఎకరాకు 450 రూపాయలు, వేరుశనగకు ఎకరాకు 480 రూపాయలు, జొన్నకు ఎకరాకు 315 రూపాయలు, మొక్క జొన్నకు ఎకరాకు 525 రూపాయలను ఈ నెల 15వ తేదీలోపు ఫ్యూచర్ జనరల్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ పేరుతో చెల్లించాలని రైతులకు తెలియజేశారు. అలాగే క్రాప్ ఇన్సూరెన్స్ నమోదు చేసుకునేవారు తప్పని సరిగా సంబంధిత రైతు సేవా కేంద్రాలలో సంప్రదించి పంట నమోదును చేయించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసా యాధికారి ఆర్.కాత్యాయని, ఫ్యూచర్ జనరల్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, డివోషనల్ కోఆర్డినేటర్ సి.విజయ్‌కుమార్, ఏఐసి మండల కో ఆర్డినేటర్ బాలప్రసాద్, ఎంపిఇఒ కె.నాగలింగేశ్వర్, రైతులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## ఆలూరుకోనలో బహిరంగవేలం

తాడిపత్రిరూరల్, డిసెంబర్ 2 ప్రభాతవార్త

మండలంలోని ఆలూరు కోన లో తలనీలాలు ప్రోగు చేసుకొనుహక్కు, కళ్యాణ మండపం, వసతిగదులు, గెస్ట్‌హౌస్, సత్ర ముల నిర్వహణ, టెంకాయలు, పూజాసామాగ్రి, కూల్‌డ్రింక్స్, ఫోటోలు, బొమ్మలు అమ్ముకొను హక్కు, పార్కింగ్ రుసుము వసూలు చేసుకొను హక్కు, హోటల్ నిర్వహిం చుకొను హక్కుకు సంబంధించి మంగళవారం ఆలూరుకోనలోని శ్రీరంగనా థస్వామి దేవస్థానం ఆవరణలో పర్యవేక్షణ అధికారి సుబ్రమణ్యం, ఆలయ ఇఒ రామాంజ నేయులు ఆధ్వర్యంలో బహిరంగవేలం నిర్వహించారు. ఇందులో భాగంగా ఏడాది కాలానికి తలనీలాల సేకరణకు సంబంధించి ఎం.రంగప్రసాద్ అనే వ్యక్తి 9 లక్షల రూపాయలకు వేలం దక్కించుకున్నారు. వాహనాల పార్కింగ్ రుసుము వసూలుకు సంబంధించి పి.వీరరాఘవరెడ్డి అనే వ్యక్తి 1,15,000 రూపాయలకు, టెంకాయలు, పూజాసామాగ్రి అమ్మకం కొరకు ఆర్.మల్లయ్య అనే వ్యక్తి 3,90,000 రూపాయలకు, కళ్యాణ మండపం, వసతిగదుల నిర్వహణకు సంబంధించి యు.రాజా అనే వ్యక్తి 2,70,000 రూపాయలకు, హోటల్ నిర్వహణకు సంబంధించి కె.లక్ష్మీదేవి అనే మహిళ 32,000 రూపాయలకు వేలం దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఒగేటి రంగనాయకులు, ఆలూరు గ్రామపెద్ద తిరుపాల్‌రెడ్డి, సిబ్బంది కాశీ, అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.



: వేలం నిర్వహిస్తున్న దృశ్యం

## గన్నెవారిపల్లి కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే జె.సి

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 2 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపం లోని గన్నెవారి పల్లికాలనీలో మంగళవారం ఎమ్మె ల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కాలనీల ోని ప్రజల సమస్యలు అడిగితె లుసుకున్నారు. ప్రజలు పలు సమస్యలను ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులతో మాట్లా డి సత్వరమే సమస్యలను పరిష్క రించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా ఆత్యాధునిక మోటార్లు అమర్చడంతో నీళ్ల సమృద్ధిగా వస్తుం డడతో ప్రజలు ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, మండల టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, జె.సి అభిమానులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే జె.సి

## అఖిల భారత మహాసభలను జయప్రదం చేయండి



పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

యాడికి, డిసెంబర్ 2 ప్రభాతవార్త

సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో విశాఖపట్నంలో ఈ నెల 31 నుండి జనవరి 4 వరకు జరిగే సిఐటియు 18వ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని అంగన్‌వాడి వర్కర్లు, ఆశా వర్కర్లు, సిఐటియు నాయకులు కలిసి మంగళవారం యాడికి మండల కేంద్రంలో పోస్టర్లను విడుదల చేశారు.

ఈ సందర్భంలో సిఐటియు నాయకులు, జిల్లా ఉపాధ్యక్షులు ఉమాగౌడ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులపై దాడి చేసే విధానాలు అవలంబిస్తున్నాయని, లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం నెలకు 26 వేలుగా నిర్ణయించాల్సిన అవసరం ఉందన్నారు. అంగన్‌వాడి, ఆశా వర్కర్లపై తీవ్ర పని భారం పెట్టి, సరైన వేతనాలు ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆయన తెలిపారు. కొత్త ప్రభుత్వాలు వచ్చిన తరువాత అంగన్‌వాడి, ఆశా వర్కర్లపై రాజకీయ వేధింపులు పెరిగాయని, అదనంగా అధికారుల వేధింపులు తీవ్రతరమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

వెంటనే అంగన్‌వాడి, ఆశా వర్కర్లపై రాజకీయ వేధింపులు ఆపి లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం 26 వేలు ఇవ్వాలని, వర్కర్లకు నాణ్యమైన మొబైల్ ఫోన్లు అందించాలని, అధిక యాప్ సర్వేలను తగ్గించాలని, తదితర డిమాండ్ల సాధన కోసం రాబోయే రోజుల్లో సిఐటియు భారీ స్థాయి ఉద్యమాలు, పోరాటాలు కొనసాగిస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మహాలక్ష్మి, బషీర్ అహ్మద్, మాయకుంట్ల మోహన్, పెద్దన్న, శ్రీనివాసులు, అంగన్‌వాడి వర్కర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.